---

మెల్లగా తెల్లారిందోయ్ ఎలా వెలుతురే తెచ్చేసిందోయ్ ఇలా బోసినవ్వులతో మెరిసే పసిపాపల్లా

చేదతో బావులలో గల గల చెరువులో బాతుల ఈతల కల కల చేదుగా ఉన్నా వేపను నమిలేవేల

చుట్ట పొగ మంచుల్లో చుట్టాల పిలుపుల్లోమాటలే కలిపేస్తూ

మనసారా మమతల్ని పండించు అందించు హృదయంలా

చలిమంటలు ఆరేలా గుడి గంటలు మోగేలా సుప్రభాతాలే వినవేలా

గువ్వలు వచ్చే వేల నవ్వులు తెచ్చే వేల స్వాగాతాలవిగో కనవేల

పొలమారే పొలమంత ఎన్నాళ్ళో నువ్వు తలచి

కలమారే ఊరంతా ఎన్నేల్లో నువ్వు విడచి

మొదట అందని దేవుడిగంట మొదటి బహుమతి పొందిన పాట

తాయిలాలకు తహతాహ లాడిన పసితనమే గురుతొస్తుందా

ఇంతకన్నా తియ్యనైన జ్ఞాపకాలే దాచగల రుజువులువెన్నో ఈ నిలయాన

నువ్వాగిన ఊయల ఒంటరిగా ఊగాల నువ్వెదిగిన ఎత్తే కనపడక

నువ్వాడిన దొంగాట బెంగల్లె మిగలాల తన్నెవరూ వెతికే వీల్లేక

కన్నులకే తీయదనం రుచి చూపే చిత్రాలే సవ్వడితో సంగీతం పలికించే సేలయేల్లే

పువ్వుల చెట్టుకు ఉందో భాష అలల మెట్టుకి ఉందో భాష అర్థమవ్వని వాల్లే లేరే అందం మాట్లాడే భాష

పలకరింపే పులకరింపై పిలుపునిస్తే పరవసించడమే

మనసుకు తెలిసిన భాష మమతలు పంచే ఊరు ఏమిటి దానికి పేరు

పల్లెటూరేగా ఇంకెవరు ప్రేమలు పుట్టిన ఊరు

అనురాగానికి పేరు కాదనే వాళ్ళే లేరెవరు



www.telugulyrics.org